सत्यमेव जयते

భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# పాఠశాలల్లో పూర్వ వృత్తి విద్య

## (Pre-Vocational Education in Schools)

విద్య మా హక్కు

సమగ్ర శిక్షా

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి

సమగ్రశిక్షా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

2020

# పాఠశాలల్లో పూర్వ వృత్తి విద్య

## (Pre-Vocational Education in Schools)

## మాడ్యూల్ లక్ష్యాలు

**ఈ కరదీపిక అధ్యయనం పూర్తయ్యేసరికి శిక్షణార్థులు ...**

- భారతదేశంలో పని ఆధారిత విద్య చారిత్రక దృక్పథాలను అవగాహన చేసుకుంటారు
- భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి ముఖ్య లక్షణాలు వివరించగలుగుతారు.
- పని అనుభవం మరియు వృత్తి పూర్వ విద్య ప్రయోజనాలను వివరించగలుగుతారు.
- సమగ్ర శిక్ష పథకం ప్రకారం పాఠశాల విద్యకు వృత్తి విద్యను ఎలా అనుసంధానం చేయవచ్చునో వివరించగలుగుతారు.

## కరదీపిక అవలోకనం

భారతదేశంలో పని ఆధారిత విద్య చారిత్రక దృక్పథాలను, నైపుణ్యాభివృద్ధిలో ప్రస్తుత పరిస్థితిని, పాఠశాల వృత్తి విద్యా కార్యక్రమాలను గురించి సమగ్రంగా తెలుసుకోవడానికి వీలుగా ఈ శిక్షణ కరదీపిక రూపొందించబడినది.

మొదటిసెషనులో ప్రాచీన విద్యావ్యవస్థ వృత్తివిద్యకు ఇచ్చిన ప్రాముఖ్యత గురించి, పని ఆధారిత (ఉపోద్ఘాతం) విద్య, పాఠశాలవిద్య వృత్తీకరణల ఆవశ్యకత, తద్వారా పెరగనున్న ఉద్యోగ అవకాశాలు మరియు జాతీయ ఉత్పాదకత గురించి ఎందరో గొప్ప ఆలోచనాపరులు, తత్త్వవేత్తలు, స్వాతంత్ర సమరయోధులు మరియు వివిధ సమయాల్లో భారత ప్రభుత్వంచే ఏర్పాటుచేయబడిన కమిటీలు, కమిషన్లు వ్యక్తీకరించిన అభిప్రాయాలు, సూచనలను వివరించడమైనది.

విభిన్నమైన లబ్ధిదారుల మధ్య సమన్వయం సాధించడం, సాధారణవిద్యలో వృత్తి నైపుణ్యాలను సమ్మిళితం చేయడం, నైపుణ్యాభివృద్ధి పథకాలను ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యంతో అమలుపరచడం, ఉన్నతవిద్య వృత్తీకరణ మొదలైన ముఖ్య లక్షణాలతో కూడిన ప్రస్తుత నైపుణ్యాభివృద్ధి స్థితిగతులను రెండవ సెషన్‌లో సవివరంగా తెలియజేయడమైనది.

పని అనుభవ కార్యక్రమం, 9 మరియు 10 తరగతుల్లో అమలయ్యే వృత్తిపూర్వ విద్యాకార్యక్రమం, పూర్వం 11 నుండి 12 వ తరగతుల్లో అమలుపరిచిన సెకండరీ విద్య వృత్తి కరణల గురించి మూడవ సెషన్‌లో చర్చించడమైనది. పాఠశాల విద్య వృత్తీకరణ అభివృద్ధి, పురోగతి మరియు సమస్యల గురించి తెలుసుకోవడానికి వీలవుతుంది. పని అనుభవం లేదా (SUPW) ప్రవేశపెట్టడంతో 1 నుండి 8వ తరగతి వరకు నైపుణ్యాధారిత కృత్యాలు నిర్వహించబడుతున్నాయి. సాధారణ విద్యతోపాటు వివిధ వృత్తులకు సంబంధించిన వృత్తి నైపుణ్యాలను నేర్చుకోవటానికి వీలుగా 9 నుండి 12వ తరగతి వరకు వృత్తివిద్యను ప్రవేశపెట్టడం జరిగింది.

విద్యను మరింత అర్థవంతం చేయడం, తద్వారా విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం విద్య వృత్తీకరణ ఉద్దేశంగా నిర్ణయించటం జరిగింది.

సమగ్రశిక్ష పథకం ప్రకారం వృత్తిపూర్వ విద్యను 6 నుండి 8 తరగతులలోనూ, వృత్తివిద్యను 9 నుండి 12 తరగతులలోనూ అమలుపరచడం జరుగుతుందని నాలుగవ సెషన్ వివరిస్తుంది. పాఠశాల వృత్తివిద్యలోని వివిధ అంశాలను క్షుణ్ణంగా తెలపడంతో, వాటిని పాఠశాలల్లో ఫలవంతంగా అమలు చేయడానికి వీలవుతుంది.







**మాడ్యూల్ సెషన్లు**

## సెషన్ 1

## భారతదేశంలో పని ఆధారిత విద్య చారిత్రక దృక్పథాలు

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన భారతీయ వేద మరియు గురుకుల విద్యావ్యవస్థ ఆధారంగా ఆధునిక భారతీయ విద్యావ్యవస్థ రూపుదాల్చింది. గురుకులాల్లో విద్యార్థులు జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు మరియు ఆ కాలంలో ప్రాబల్యంలో ఉండిన విషయాల (subjects) జ్ఞానాన్ని అభ్యసించేవారు. గురుశిష్యుల మధ్య ఉన్నతమైన సంబంధాలు ఉండేవి. కఠినమైన క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు గురువుల వద్ద విద్యాభ్యాసం చేసేవారు. సనాతన భారతీయవిద్యలో సైద్ధాంతిక అంశాల కంటే జీవనసత్యాలకు, పనికి ప్రాధాన్యత ఉండేది. కేవలం కుటుంబ జీవనానికి సంబంధించిన సూచనలు స్వీకరించడం మాత్రమే కాకుండా వృత్తి గౌరవాన్ని పెంచేలా వివిధ వృత్తులకు సంబంధించిన పనుల్లోను, సామాజిక సేవలోనూ శిక్షణ పొందే వారు. సనాతన సంప్రదాయాలను కొనసాగిస్తూ, సమైక్యతకు పాటుపడుతూ, బాధ్యతాయుతమైన, సామాజిక విలువలతో కూడిన విద్యను గురుకుల విద్యార్థులు పొందేవారు.

స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, అరవింద్ ఘోష్, గాంధీ, అంబేద్కర్, సర్వేపల్లి రాధాకృష్ణన్ లాంటి గొప్ప తాత్విక వేత్తలు, ఆలోచనాపరులు మరియు వివిధ విద్యా కమిషన్లు విద్య వృత్తీకరణకు సంబంధించి అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. తద్వారా విస్తృతంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, జాతీయ ఉత్పాదకతను సాధించవచ్చునని తెలిపారు.

వృత్తివిద్యకు సంబంధించి ఒక నియత వ్యవస్థ రూపొందించాల్సిన అవసరం, ఇందుకు సంబంధించిన నేపథ్యం మొదలైనవన్నీ చార్లెస్ ఉడ్ రూపొందించిన ఉడ్స్ డిస్పాచ్ (1854) సమయం నుంచే మనం గమనించవచ్చు. భారతీయ విద్యారంగానికి సంబంధించి ఉడ్స్ డిస్పాచ్ 'మాగ్నా కార్టా'గా ప్రసిద్ధి పొందింది. సాధారణ విద్యను అప్పటిదాకా సాగుతున్న సంప్రదాయమార్గం నుంచి మళ్ళించి, దానికి వృత్తివిద్యను అనుసంధానం చెయ్యాల్సిన అవసరాన్ని ఉడ్స్ డిస్పాచ్ స్పష్టంగా పేర్కొంది. వృత్తి విద్యాపాఠశాలలు, కళాశాలలు, సాంకేతిక సంస్థలు మొదలైనవాటిని ఏర్పాటుచెయ్యాలని కూడా ఉడ్స్ డిస్పాచ్ సూచించింది.

భారతీయ విద్యా కమిషన్ (1882)గా పేరుపొందిన హంటర్ కమిషన్ విద్యారంగ సమస్యలను పరిశీలించిన తర్వాత ఉన్నత పాఠశాల స్థాయిలో రెండు విభిన్నమైన పద్ధతులను అనుసరించాలని సూచించింది. విశ్వవిద్యాలయ కోర్సులలో చేరడానికి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడం మొదటి మార్గమైతే వృత్తిపరమైన శిక్షణల తీసుకోవటం రెండవ మార్గం.

**ఉడ్ మరియు అబ్బోట్ కమిషన్ (1936) వృత్తి విద్యా ప్రాముఖ్యతను చాటుతూ ఇచ్చిన సూచనలు**

1. వివిధ వృత్తి విద్యారంగాల అవసరాల ఆధారంగా వృత్తివిద్యను వ్యవస్థీకృతంగా నిర్వహించాలి. ఏ ఒక్కవృత్తి విద్యావిభాగం / రంగం కూడా అప్రాధాన్యత కారణంగా వెనుకబడిపోకూడదు.
2. భాష, విజ్ఞానశాస్త్రాలతో అనుసంధానం చేస్తూ వృత్తివిద్యను కూడా నిర్వహించి, దాని ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి.
3. ఇప్పటికే వివిధ వృత్తుల్లో కార్మికులుగా ఉన్నవారికి వృత్త విద్యా కళాశాలలు, పాఠశాలల్లో వారానికి కనీసం 2½ రోజులు శిక్షణ ఇవ్వాలి. ఈ శిక్షణ కాలానికి సంబంధించి పూర్తి వేతనాన్ని కార్మికులకు చెల్లించాలి.
4. ఇతర బోధనా విషయాలతో సమాన స్థాయిలో వృత్తి విద్యకు ప్రాధాన్యత నిచ్చి, ప్రోత్సహించాలి.
5. ఇతర బోధన విషయాలను పరిపూర్ణం చేసేదిగా వృత్తి విద్యను భావించాలి.
6. వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కూడా వృత్తివిద్యా శిక్షణ ఇవ్వాలి.
7. ఉన్నత పాఠశాల స్థాయితో సమానంగా 8 తరగతి నుండే 3 సంవత్సరములు వృత్తి విద్యను జూనియర్ ఎడ్యుకేషనల్ స్కూల్ గాను, ఇంటర్మీడియట్‌తో సమానంగా 11వ తరగతి నుండి 2 సంవత్సరముల వృత్తి విద్యను సీనియర్ ఒకేషనల్ స్కూల్‌గా నిర్వహించేలా రెండు రకాల వృత్తివిద్యా పాఠశాలలను ఏర్పాటు చేయాలి.
8. శిక్షణానంతరం జారీచేయు పాస్ సర్టిఫికెట్స్ యందు శిక్షణలో కనబరచిన నైపుణ్యాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలి.
9. వృత్తి కేంద్రాలకు దగ్గరలోనే వృత్తి విద్యా పాఠశాలలు ఏర్పాటు చేయాలి.
10. ఇప్పటికే వివిధ వృత్తులలో పనిచేస్తున్న వారికి స్వల్పకాలిక తరగతులను నిర్వహించాలి.

11. స్వల్పకాలిక తరగతులను సాధ్యమైనంతవరకు పగటి పూట మాత్రమే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి.

వృత్తి విద్యాంశాలైన మానవ కృషి, ఉత్పాదక కృత్యాలను తప్పనిసరిగా మూల్యాంకనం చేయాల్సిందే నంటూ 1937 లోనే మహాత్మా గాంధీ నొక్కి వక్కాణించారు. 1938లో సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వార్ధా విద్యా విధానంపై బి.జి.ఖేర్ అధ్యక్షతన (Nai Taleem of Mahatma Gandhi) ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ వార్ధా విద్యా పథకాన్ని అమలు పరచాలంటూ అన్ని ప్రొవిన్షియల్ గవర్నమెంట్స్‌కు సూచించింది. 1938 లోనే జాకీర్ హుస్సేన్ కమిటీ గాంధీ గారి విద్యావిధానానికి వాస్తవిక రూపాన్నిస్తూ ఎలిమెంటరీ స్థాయిలో జాతీయ విద్యా నమూనాలను అంగీకరించింది.

స్వాతంత్ర్యానంతరం దేశంలో ఎలాంటి విద్యా విధానాన్ని అమలు పరచాలనే చర్చ సుదీర్ఘంగా జరిగింది. మనదేశ సంస్కృతి సంప్రదాయాలు మతాచారాలకు భంగం వాటిల్లకుండా, దేశాభివృద్ధికి దోహదపడే శాస్త్ర, సాంకేతికతలను అభివృద్ధి పరచాలని భావించారు. భారత ప్రభుత్వం విద్యా సంస్కరణల కోసం అనేక కమీషన్లను నియమించింది.

సెకండరీ విద్యా కమిషన్ (1952-53) సెకండరీ మరియు ఉపాధ్యాయ విద్యపై దృష్టి కేంద్రీకరించింది. సెకండరీస్థాయిలో వైవిధ్యభరితమైన కోర్సులను అమలుపరచడం ద్వారా పాఠశాలలు బహుళ ప్రయోజనకరంగా మారుతాయని సూచించింది. ఈ పాఠశాలలు, వ్యవసాయం, వ్యాపారం, వాణిజ్యం, హోం సైన్స్, లలిత కళలు, హ్యూమానిటీస్‌లలో ఒకటి లేదా ఎక్కువ ప్రాక్టికల్ కోర్సులు ప్రవేశపెట్టాయి. తర్వాత విద్యా కమిషన్ (1964-66) విద్యపై సమగ్ర సమీక్ష నిర్వహించి వివిధ విద్యాస్థాయుల్లో జాతీయ నమూనాలను సూచించింది. ఈ కమిషన్ వృత్తివిద్యతో పాటు పనిఅనుభవ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని సలహా ఇచ్చింది.

జాతీయ విద్యా విధానం (1968) సాంకేతిక మరియు వృత్తివిద్య కొరకు సౌకర్యాలను మెరుగు పరచాలని ప్రముఖంగా పేర్కొంది. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (NCERT) ప్రచురించిన హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ అండ్ ఇట్స్ ఒకేషనలైజేషన్ అనే పత్రంలో స్థానిక అవసరాలకు, ఉపాధి అవకాశాలకు సరిపడే వృత్తివిద్యా ప్రణాళికలను జిల్లా స్థాయి సర్వేల ద్వారా రూపొందించి, మార్గదర్శకత్వం (guidance) మరియు మంత్రణం (counselling) తర్వాత వారికి ఇష్టమైన వృత్తులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛను కలిగించాలని సూచించింది. 1976-77 సంవత్సరం నుంచి కొన్ని రాష్ట్రాల్లో వృత్తివిద్యా కార్యక్రమాన్ని (VEP) సాధారణ విద్యాసంస్థల్లో +2 స్థాయి నుండి వృత్తివిద్యా కోర్సులను అందుబాటులోకి తెచ్చారు.

ప్రతిపాదిత విద్యా పునర్వ్యవస్థీకరణలో వృత్తివిద్యకు సంబంధించి అమలు చేసే కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని జాతీయ విద్యా విధానం (1986) పేర్కొంది. వివిధ వృత్తులకు అనుగుణంగా రూపొందించిన కోర్సులకు సమాంతర మార్గాలను ఏర్పాటు చేయాలని కూడా పేర్కొంది. వృత్తివిద్యా కోర్సులు సాధారణంగా సెకండరీ స్థాయి తర్వాత అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. కానీ కావాలని కోరుకునే వారికి ఎనిమిదవ తరగతి నుండే ఆ కోర్సులను అందుబాటులోకి తెచ్చే సౌలభ్యం ఉండాలి.

ఇటువంటి మార్పులన్నీ 1986లో కార్యరూపం దాల్చాయి. NCERT చే ఏర్పాటు చేయబడిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ (CIVE) వృత్తివిద్యాపరమైన పరిశోధనలు, పర్యవేక్షణ మరియు స్వీయ మదింపు నిర్వహించాలి. వృత్తివిద్యలో డిప్లమా, అడ్వాన్స్ డిప్లమా మరియు డిగ్రీ ప్రోగ్రాములు ఎంపిక చేయబడిన పాలిటెక్నిక్ అనుబంధ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు యందు మరియు వృత్తివిద్య కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టవలసిందిగా సూచించారు.

జాతీయ విద్యా విధానం (1986) అమలు తీరుపై ఏర్పాటుచేసిన కార్యాచరణ ప్రణాళిక (1992) సెకండరీ స్థాయి నందు వృత్తి విద్య పై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు తమంతట తామే ఎంపిక చేసుకోగల ప్రాముఖ్యతను చాటి చెప్పింది. విద్యార్థులు తమ ఆసక్తులు, దృక్పథాలను అనుసరించి తమ వృత్తులను ఎన్నుకోవడం ద్వారా ఉత్పాదకత మరియు భాగస్వామ్యం పెరుగుతాయని పేర్కొంది.

## కృత్యం 1

**బృంద చర్చ**

**శిక్షణార్థులు**

లక్ష్యం : పని ఆధారిత విద్య ప్రాముఖ్యతను అవగాహన చేసుకునేలా చేయడం.

**విధానం**

- ఒక్కొ బృందంలో ముగ్గురు శిక్షణార్థులు ఉండేలా బృందాలను ఏర్పరచుట
- పని ఆధారిత విద్య మరియు వృత్తి విద్యలకు సంబంధించిన చారిత్రక దృక్పథాల గురించి బృందాల వారి చర్చించమని కోరడం.
- భారతదేశంలో వృత్తి విద్య అభివృద్ధి చెందిన తీరుకు సంబంధించిన స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత జరిగిన సంఘటనలకు చెందిన జ్ఞానాన్ని ఇతర బృందాలతో పంచుకోమని కోరడం.

**కృత్యం 2**

**నేనెవరు**

**లక్ష్యం :** పని ప్రపంచంలోని వివిధ వృత్తుల గురించి శిక్షణార్థులు తెలుసుకొని, ఆయా వృత్తులు నిర్వహించే ప్రజలు చేసే పనులను చేసి చూపుట.

**విధానము :**

- సమ సంఖ్యలో సభ్యులు ఉండేలా శిక్షణా తరగతులను రెండు లేదా అంతకంటే ఎక్కువ బృందాలుగా విభజించాలి.
- ఒక్కో బృందానికి కొన్ని వృత్తుల పేర్లను నిర్ణయించాలి.

**ఉదాహరణకి :** మేస్త్రి, కార్పెంటర్, ప్లంబర్, గృహోపకరణాలను రిపేరు చేసే టెక్నీషియన్, తోటమాలి, బ్యూటీషియన్ వగైరా.

- బృంద సభ్యులు వివిధ వృత్తులు నిర్వహించే ప్రజలు చేసే పనుల పట్టికను రాయాలి.
- బృందం నుంచి బయటకు వచ్చిన సభ్యుడు, ఏదేని ఒక వృత్తికి చెందిన పనులను చేసి చూపాలి.
- ఇతర బృంద సభ్యులు ఆ పనులు ఏ వృత్తికి చెందినవో చెప్పాలి. కచ్చితంగా చెప్పినవారికి పాయింట్స్ కేటాయించాలి.
- ఇదేవిధంగా ఇతర బృందాల సభ్యులు ఆటను కొనసాగించాలి.
- ఎక్కువ పాయింట్లు సాధించిన బృందాన్ని విజేతగా ప్రకటించాలి.

## స్వీయ మదింపు

1. ఉడ్ మరియు అబోట్ కమిషన్ 1936 వృత్తి విద్యను ఉన్నత స్థితికి తీసుకురావడానికి ఇచ్చిన రెండు ముఖ్యమైన సూచనలు ఏవో తెలపండి.
2. భారతదేశంలో స్వాతంత్రానికి ముందు, ఆ తర్వాత ఏర్పాటు చేసిన కమిషన్ల అన్నీ ఎందుకు వృత్తివిద్యకు అంతటి ప్రాముఖ్యతను ఇస్తూ సూచనలు చేశాయి?

### సెషన్ 2 : నైపుణ్య అభివృద్ధి ప్రస్తుత పరిస్థితి

భారతదేశంలో వృత్తివిద్య మరియు శిక్షణ (VET) కార్యక్రమముతో దేశంలోని యువతను చైతన్య పరిచి పెద్దసంఖ్యలో భాగస్వాములు అయ్యేలా చేయడం; వారిలోని నైపుణ్యలేమిని గుర్తించి, శిక్షణల ద్వారా తగ్గించి, డిమాండ్, సప్లయ్‌లను దృష్టిలో ఉంచుకొని తగినంతగా నైపుణ్యంతో కూడిన మానవ వనరులను రూపొందించడం ; పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల్లో సాధారణ విద్య, వృత్తివిద్యలకు సమాన ప్రాధాన్యతనివ్వడం ; ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహించడం; సంప్రదాయబద్ధంగా శిక్షణ పొందిన కార్మికులను వారి నైపుణ్యాలను ఆధారంగా మదింపు చేసి, స్థాయిలను బట్టి సర్టిఫికెట్స్ జారీ చేయడం ద్వారా 'నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ (NSQF) ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ సంస్థలు నైపుణ్యాభివృద్ధి కోర్సులకు అర్హులుగా చేయడం ద్వారా మెరుగైన వృత్తిపర అవకాశాలను పొందుతారు.

2015 సం॥ లో జూలై 15న నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక కొరకు సమగ్ర జాతీయ విధానం రూపొందించినారు. 2022 నాటికి 40 కోట్ల మంది ప్రజలకు శిక్షణ ఇచ్చే లక్ష్యంతో భారత ప్రభుత్వం 'స్కిల్ ఇండియా మిషన్' ను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి, నైపుణ్య అభివృద్ధి సమ్మిళిత వ్యూహాలను రూపొందించుకొని అమలు పరిచేందుకు రాష్ట్రాలలో స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ (SDM) లను ఏర్పాటు చేయడమైనది. 2009 లో నెలకొల్పబడిన జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ (NSDC), ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాల అభివృద్ధికి

సంబంధించిన ప్రణాళికల రూపకల్పన, భౌతిక వసతుల అభివృద్ధి జాతీయస్థాయి వృద్ధి ప్రమాణాల వృద్ధి, శిక్షణ, మదింపు మరియు సర్టిఫికెట్లు జారీ మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. భారత ప్రభుత్వంచే గుర్తించబడిన, వేగవంతంగా అభివృద్ధి చెందుచున్న రంగాల్లో 15 కోట్ల మంది ప్రజలకు 2022 నాటికి నైపుణ్యాభివృద్ధి కలిగించాలని జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ (NSDC) నిర్దేశించుకున్నది.

## సెషన్ 2

# నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలోని ముఖ్యాంశాలు

### సమన్వయీకృత చర్య మరియు పొందిక

భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి సాధనకు కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ (NSDC), సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (SSC) ముఖ్య భాగస్వాములుగా సమన్వయంతో కృషి చేస్తున్నాయి. దేశంలో నైపుణ్యాభివృద్ధి అమలును వేగవంతం చేయడం కోసం 2014 లో నైపుణ్య అభివృద్ధి మరియు వ్యవస్థాపకత కొరకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయబడింది.

యువతను నైపుణ్య పరిచయ క్రమంలో ఎదురయ్యే సమస్యల్ని అధిగమించడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడం మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలకు ఆదరణను తీసుకురావడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశం. వీటిని సాధించడంలో నిరంతర ప్రభుత్వ ఆర్థిక సహకారం, బలమైన వనరులు పంపిణీ వ్యవస్థ, నిర్దిష్టమైన మరియు వైవిధ్యభరితమైన శిక్షణా పద్ధతులు, ప్రైవేట్ సంస్థల సహకారం చాలా అవసరం. ఇవన్నీ గుణాత్మక నిర్వహణలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

### సాధారణ విద్యతో వృత్తి నైపుణ్యాలను సమ్మిళితం చేయడం

సాధారణ విద్యకు వృత్తివిద్యను సమ్మిళిత పరుస్తూ, తరగతి గదుల నుండి పని ప్రదేశాలు లేదా పని కేంద్రాలకు సరళమైన ప్రవర్తన సాధించడానికి మానవ వనరుల అభివృద్ధి శాఖ (MHRD) 2012లో నేషనల్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్ వర్క్ (NVEQF) ను ప్రకటించింది.

వృత్తివిద్యా శిక్షణ ద్వారా విద్యార్థులు సాధించిన నైపుణ్యాన్ని క్లిష్టత ఆధారంగా 10 NSQF లెవెల్స్ గా వర్గీకరించారు. అతిసరళ స్థాయి నైపుణ్యాన్ని లెవెల్ 1 లో మొదలుపెట్టి అతిక్లిష్టత స్థాయి నైపుణ్యాన్ని లెవెల్ 10లో ఉంచడం జరిగింది. 9వ తరగతి ముగిసేసరికి 1వ లెవెల్ లోని నైపుణ్యాలను ప్రదర్శించగలగాలి. ఇలాగే ప్రతి విద్యా సంవత్సరం ఒక NSQF లెవల్ పెంచుకుంటూ వెళ్ళాలి. డిప్లమో కోర్సును ముగిసే సరికి NSQF లెవెల్ 5 లోని నైపుణ్యాలను ప్రదర్శించగలగాలి. తర్వాతి 6-10 (NSQF) లెవెల్స్‌ను కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అడ్వాన్స్ డిప్లమా, డిగ్రీ గా పొందుతారు.

విద్యార్థి పనితీరు (process required) వృత్తి సంబంధ జ్ఞానం, వృత్తి నైపుణ్యం, ప్రాథమిక నైపుణ్యం (core skill) మరియు బాధ్యత. ఈ అయిదు రంగాల్లో విద్యార్థులు సాధించిన పురోగతిని పరిగణలోకి తీసుకొని (NSQF) లెవెల్ ను నిర్ణయిస్తారు.

## పట్టిక 1

| ఎన్ఎస్ క్యూఎఫ్ లెవెల్ | అవసరమైన ప్రక్రియ (Process Required) | వృత్తిపరమైన జ్ఞానం (Professional Knowledge) | వృత్తిపరమైన నైపుణ్యం (Professional Skill) | మౌలిక నైపుణ్యం (Core skill) | జవాబు దారీ తనం (Responsibil-ity) |
|---|---|---|---|---|---|
| 1 | వ్యక్తిని క్రమం తప్పకుండా చేస్తున్న పనిని ప్రక్రియను క్రమం తప్పకుండా పునరావృతం చేస్తుంది. ముందస్తు అభ్యాసం అవసరం లేదు. | సాధారణ వ్యక్తులకు సంబంధించిన పదజాలం ఆదేశాలకు సంబంధించిన పదాలు అర్థాల అవగాహన | పునరావృతమవుతున్న మళ్ళీ మళ్ళీ జరిగే అంశాలపై భద్రతా పరమైన చర్యలు | చదవడం, రాయడం, కూడడం, తీసివేయడం వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలు సామాజిక మతపరమైన వైవిధ్యత గురించి అవగాహన ,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన | జవాబు దారీ తనం ఉండడం యజమాని నిరంతర పర్యవేక్షణతో పని చేయాలి. |
| 2 | పునరావృతమయ్యే పని ప్రక్రియలకు వ్యక్తులను తయారు చేయుట, కొంత అవగాహన కలిపిస్తూ ఎక్కువ అభ్యాసం చేయించుట. | పరిమిత సందర్భానికి తగిన సాంద్ర-సాధనాలు పని మరియ లభ్యత గురించి పరిమిత అవగాహన. | కొద్దిపాటి నైపుణ్యాలు పరిమిత సందర్భాలు వినియోగించడం సాధనాలు ఎంపిక చేసుకుని వినియోగించడం వృత్తిపర పనులలో సహాయం చేయడం, మంచిపని, చెడుపని నాణ్యత గురించి పెద్దగా ఆలోచించక పోవడం. | రాత మూలకంగా, మౌఖికంగా అంక గణితం సంఖ్యలు లెక్కించడం వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాలు సరిచూసుకోవడం, సాంఘిక రాజకీయ మత పరమైన వైవిధ్య వాతావరణం అర్థం చేసుకోవడం పర్యావరణ జాగృతి కలిగి ఉండటం. | జవాబుదారీ తనం లేదు. ఒకరి అజమాయిషీలో పని చేస్తూ ఉండుట. |

| ఎన్ఎస్ క్యూఎఫ్ లెవెల్ | అవసరమైన ప్రక్రియ (Process Required) | వృత్తిపరమైన జ్ఞానం (Professional Knowledge) | వృత్తిపరమైన నైపుణ్యం (Professional Skill) | మౌలిక నైపుణ్యం (Core skill) | జవాబు దారీ తనం (Responsibil-ity) |
|---|---|---|---|---|---|
| 3 | వ్యక్తి పరిమిత పరిధి గల పరిమిత పనులు ఊహించదగినవి చేయుట. | వృత్తి, ఉద్యోగాలలో మౌలిక సూత్రాలు ప్రక్రియలు మౌలిక విరాలు ఆచరణలోకి తెచ్చుట. | ఆచరణ నైపుణ్యాన్ని జ్ఞప్తికి తెచ్చుకోవడం ప్రదర్శించడం. రొటీన్‌గా పునరావృతమయ్యే పనులను పరిమిత పరిధిలో ఆచరించడం. | మౌఖికంగా రాత పూర్వకంగా మౌలిక అవగాహన మౌలిక అంకగణితం బీజగణితం ఆచరణ వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలు సాంఘిక జీవ పరిసరాల గురించి అవగాహన | స్వీయంగా పనిచేస్తూ నేర్చుకునే జవాబు దారీ తనం |
| 4 | మౌఖికంగా, రాత పూర్వకంగా మౌలిక అవగాహన, మౌలిక అంకగణితం, బీజ గణిత సూత్రాల ఆచరణ. వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలు, సాంఘిక జీవ పరిసరాల గురించి మౌలిక అవగాహన. | పరిమిత సందర్భానికి తగిన సామగ్రి, సాధనాలు పని మరియు నాణ్యత గురించి పరిమిత అవగాహన. | స్వయంగా పనిచేస్తూ నేర్చుకునే జవాబుదారీ తనం. | రాత మూలకంగా అంక గణితం, సంఖ్యలు లెక్కించడం, వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాలు సరి చూసుకోవడం, సాంఘిక, రాజకీయ మతపరమైన వైవిధ్య వాతావరణం అర్థం చేసుకోవడం, పర్యావణ జాగృతి కలిగి ఉండటం. | జవాబుదారీ తనం లేదు. ఒకరి అజమాయిషీలో పనిచేస్తుండుట. |

| ఎన్ఎస్ క్యూఎఫ్ లెవెల్ | అవసరమైన ప్రక్రియ (Process Required) | వృత్తిపరమైన జ్ఞానం (Professional Knowledge) | వృత్తిపరమైన నైపుణ్యం (Professional Skill) | మౌలిక నైపుణ్యం (Core skill) | జవాబు దారీ తనం (Responsibility) |
|---|---|---|---|---|---|
| 5 | వైవిధ్యమైన సాంకేతిక నైపుణ్యం జ్ఞానంపై స్పష్టత. అనుభవంలో ఉన్న ప్రక్రియలపై అవగాహన ఉండటం. | వివరాల జ్ఞానం, సూత్రాలు, ప్రక్రియలు మరియు సాధారణ భావనలు పనిలోనూ అధ్యయనంలోనూ కలిసి ఉండటం. | జ్ఞానాత్మక, ఆచరణాత్మక నైపుణ్యాలు పనులు నిర్వహించడానికి మరియు సమస్యలు పరిష్కరించడానికి ఎంపిక మరియు ఆచరణలు మౌలిక పద్ధతులలో సాధనాలు మరియు సామగ్రి ద్వారా అవసరం కలగడం. | అవసరమైన గణిత నైపుణ్యం, సాంఘిక, రాజకీయ మరియు విషయాలతో కూడిన సేకరించే నైపుణ్యం, వ్యక్తీకరించే నైపుణ్యం. | తన పనికి అభ్యసనానికి బాధ్యత వహించడం. ఇతరుల పనికి, అభ్యసనానికి కూడా బాధ్యత వహించడం. |
| 6 | అధిక పరిధి గల సాంకేతిక నైపుణ్యం, జ్ఞాన స్పష్టత మరియు ఆచరణ స్పష్టత విశాలమైన పనిలో కలిగి ఉండడం. ప్రామాణిక మరియు అప్రమాణిక అభ్యాసాలు కలిగి ఉండడం. | వివరాలు మరియు సిద్ధాంత జ్ఞానం పని ప్రపంచానికి అధ్యయనానికి సంబంధించిన విశాలమైన సందర్భాలలో కలిగి ఉండడం. | జ్ఞానాత్మక, ఆచరణాత్మక జ్ఞానాన్ని ప్రత్యేక సమస్యల సాధనకు పరిష్కారాలను కనుక్కోవడానికి పని పరిధిలోనూ, అధ్యయన పరిధిలోనూ కలిగి ఉండడం. | గణిత గణనాలలో మంచి జ్ఞానం కలిగి ఉండడం. సామాజిక, రాజకీయ పరిస్థితుల అవగాహన, సమాచార సేకరణలో మంచి జ్ఞానం కలిగి ఉండడం, సమాచారాన్ని సేకరించడంలోనూ కూర్చడంలోనూ జ్ఞానం కలిగి ఉండడం మరియు ఆర్థిక భావ వ్యక్తీకరణ కలిగి ఉండడం. | తన పనికి, తన అధ్యయానికి జవాబుదారీగా ఉండటం. ఇతరుల పనులకు మరియు అధ్యయనానికి బాధ్యత వహించడం. |

| ఎన్ఎస్ క్యూఎఫ్ లెవెల్ | అవసరమైన ప్రక్రియ (Process Required) | వృత్తిపరమైన జ్ఞానం (Professional Knowledge) | వృత్తిపరమైన నైపుణ్యం (Professional Skill) | మౌలిక నైపుణ్యం (Core skill) | జవాబు దారీ తనం (Responsibil-ity) |
|---|---|---|---|---|---|
| 7 | ప్రత్యేక సైద్ధాంతిక మరియు ఆచరణ నైపుణ్యాలు రొటీన్‌గా నాన్ రొటీన్‌గా గల సందర్భాలలో పట్టు కలిగి ఉండడం. | విశాల సందర్భాలలో విశాలమైన సైద్ధాంతిక జ్ఞానం కలిగి ఉండడం. | పనికి సంబంధించిన విశాలమైన జ్ఞానాత్మక ఆచరణాత్మక నైపుణ్యాలకు పరిష్కారాలు కనుక్కునే నైపుణ్యం. | మంచి తార్కిక మరియు గణన నైపుణ్యాల పరిజ్ఞానం సామాజిక, రాజకీయ జీవ పరిసరాల గురించి సమాచారాన్ని సేకరించి ప్రదర్శించగల అవగాహన కలిగి ఉండడం. | పూర్తిస్థాయి జవాబు దారీతనం, పూర్తిస్థాయి ఉత్పత్తికి బృందాన్ని సిద్ధం చేయడం. |
| 8 | సమగ్ర, జ్ఞానాత్మక సిద్ధాంత జ్ఞానం మరియు ఆచరణ నైపుణ్యాలు అమూర్త సమస్యలను సాధించడానికి సృజనాత్మక పరిష్కారాలను కనుక్కునే నేర్పు. స్వయం అధ్యయనం మేథోపరమైన స్వతంత్రత విశ్లేషణాత్మక సామర్థ్యం మరియు ఉత్తమ భావ ప్రసారం కలిగి ఉండుట. | పని సందర్భంలో యాజమాన్య మరియు పర్యవేక్షణ నైపుణ్యాలను ప్రదర్శించడం. ఇతరుల పనిలో, బృంద పనిలో ఊహించలేని మార్పులకు సంబంధించి అధ్యయనం చేయడం. | - | - | - |

| ఎన్ఎస్ క్యూఎఫ్ లెవెల్ | అవసరమైన ప్రక్రియ (Process Required) | వృత్తిపరమైన జ్ఞానం (Professional Knowledge) | వృత్తిపరమైన నైపుణ్యం (Professional Skill) | మౌలిక నైపుణ్యం (Core skill) | జవాబు దారీ తనం (Responsibil-ity) |
|---|---|---|---|---|---|
| 9 | ఉన్నతమైన, ఆధునికమైన జ్ఞానం నైపుణ్యం సబ్జెక్టుపై అవగాహన నూతనత్వాన్ని సబ్జెక్టుపై సామర్థ్యాన్ని ప్రదర్శించడం, పరిశోధన ఫలితాలను ప్రదర్శించడం. | సంక్లిష్ట సాంకేతిక కృత్యాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే బాధ్యత వహించడం. | - | - | - |
| 10 | పరిశోదన మరియు పాండిత్యాల ద్వారా ఉత్తమమైన, ప్రత్యేకమైన జ్ఞానం మరియు సమస్యా పరిష్కార నైపుణ్యం కలిగి ఉండడం. | వ్యూహాత్మక నిర్ణయాలు సంక్లిష్ట సందర్భాలలో తలెత్తితే బాధ్యత వహించడం. | - | - | - |

## జాతీయ వృత్తి ప్రమాణాలు

పరిశీలించగలగి కొలవగలిగిన జ్ఞానాన్ని మరియు నైపుణ్యాన్ని యోగ్యత లేదా సామర్థ్యం అంటారు. వృత్తి విద్య మరియు శిక్షణా మేలైన పనితీరుకు నైపుణ్య ప్రమాణాలు మరియు అంచనా కీలకం. అత్యున్నత ప్రమాణాలతో వృత్తి విద్యా శిక్షణ (VET) దేశవ్యాప్తంగా వివిధ సంస్థలచే జారీ చేయబడిన VET సర్టిఫికెట్‌లకు మంచి గుర్తింపు లభిస్తుంది. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (SSCs) లేదా ఇతర సంస్థలచే అభివృద్ధి పరిచిన జాతీయ వృత్తి ప్రమాణాలు (NOs) ను నేషనల్ స్కూల్ క్వాలిఫికేషన్ కమిటీ (NSQC) చే సమీక్షించబడి, వాటి స్థాయిలు నిర్ధారించబడతాయి. వివిధ విభాగాల్లోని ఉద్యోగులకు కావలసిన అర్హతలు నేషనల్ క్వాలిఫికేషన్స్ రిజిష్టర్ (NQR) లో లభిస్తాయి. ఆస్ట్రేలియా, కెనడా, చిలీ, డెన్మార్క్, జపాన్, మలేషియా, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, ఫిలిప్పైన్స్, యునైటెడ్ కింగ్ డమ్, యుఎస్ఏ మొదలగు దేశాలు వృత్తి మరియు శిక్షణ ప్రమాణాలను రూపొందించాయి. కొన్ని దేశాలు అంతర్జాతీయ వృత్తివిద్యా శిక్షణ నిర్వహణ నియమావళిని రూపొందించడానికి కృషి చేస్తున్నాయి. NSQF ద్వారా సంపాదించిన నైపుణ్య అర్హతలకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అర్హత ముసాయిదాకు సమతుల్యత ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగులు ఏ దేశంలోనైనా పనిచేయడానికి అవకాశాలు మెరుగవుతాయి.

## ఉన్నత విద్య వృత్తీకరణ

ఉన్నతవిద్యలో వృత్తివిద్యను సమ్మిళితం చేయటం ద్వారా పట్టభద్రులకు (Bachelor of Vocational Education B. Voc.) ఉద్యోగ అవకాశాలు అధికం అవుతాయి. ప్రమాణాలను పాటించే కళాశాలల్లోని కోర్సుల్లో నైపుణ్యతపై ఎక్కువ దృష్టి సారిస్తున్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (UGC) ప్రవేశపెట్టిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (CBCS)కు వృత్తి విద్యా కోర్సులను సమ్మిళితం చేయడం ద్వారా ఉద్యోగ అవకాశాల చట్రంలో సమాంతర మరియు నిలువు కదలికకు మార్గం సుగమమౌతుంది. CBCS ద్వారా అభ్యర్థులు తమకు నచ్చిన కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది. (Core, Elective or Minor or Soft Skill Courses)

### కృత్యము 1

### చర్చ

శీర్షిక : సాధారణవిద్యతో పాటు వృత్తివిద్యను కొనసాగించడం కంటే సాధారణవిద్యతో వృత్తి నైపుణ్యాలను సమ్మిళితం చేసి బోధించడం మంచిది.

లక్ష్యం : వృత్తివిద్య సమ్మిళితపద్ధతిపై శిక్షణార్థుల్లో అవగాహన పెంపొందించడం.

విధానం : శీర్షికను లేదా తీర్మానాన్ని బలపరచు బృందం, వ్యతిరేకించే బృందం అంటూ రెండు బృందాలను ఏర్పరచాలి.

- తీర్మానాన్ని బలపరిచే బృందం నుంచి ఒక సభ్యుడు చర్చను ప్రారంభించి, తన వాదనలను వినిపించాలి. వ్యతిరేకించే బృందసభ్యులు ఆ వాదనలను ఖండిస్తారు.
- తర్వాత తీర్మానాన్ని వ్యతిరేకించే బృందం నుంచి ఒక సభ్యుడు చర్చను కొనసాగిస్తూ, తన వాదనలను వినిపించాలి. బలపరిచే బృంద సభ్యులు ఆ వాదనలను ఖండిస్తారు. ఇలాగే ఒకరి తరువాత మరొకరు చర్చను కొనసాగిస్తారు.
- చివరిగా రిసోర్స్ పర్సన్ ముగింపును ఇస్తారు.

### కృత్యము 2

### ప్రదర్శన

శీర్షిక : నైపుణ్య అభివృద్ధిలో వివిధ ఏజెన్సీల/సంస్థల పాత్ర.

లక్ష్యం : నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు లేదా పథకాల అమలుకు కృషి చేసే వివిధ ఏజెన్సీల/సంస్థల పాత్ర మరియు విధుల గురించి శిక్షణార్థుల్లో అవగాహన పెంపొందించడం.

విధానం : గ్రూపులుగా ఏర్పడిన శిక్షణార్థులు, నైపుణ్యాల అభివృద్ధికి కృషి చేస్తున్న వివిధ మంత్రిత్వ శాఖలు, సంస్థల యొక్క వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు లేదా పథకాల అమలుకు కృషి చేసే వివిధ మంత్రిత్వ శాఖలు మరియు సంస్థల పాత్రలను, అవి అమలు పరిచే వివిధ కార్యక్రమాలను తెలుపుతూ నివేదికలను అన్ని ప్రాంతాల వారు రూపొందించాలి. అన్ని ప్రాంతాల వారు తమ నివేదికలను ప్రదర్శించాలి.

## స్వీయ మదింపు

క్రింద కనబరిచిన వాటికి 80-100 పదాలతో సంక్షిప్తంగా రాయండి.

i) సాధారణవిద్యతో వృత్తి నైపుణ్యాలను సమ్మిళితం చేయడం.

ii) జాతీయ వృత్తి ప్రమాణాలు.

iii) ఉన్నత విద్య వృత్తీకరణ.

### సెషన్ 3

# పని అనుభవం మరియు పూర్వ వృత్తి విద్యాకార్యక్రమం

భారతదేశంలోని పాఠశాలల్లో విద్య వృత్తీకరణ వివిధ పేర్లతో ప్రవేశపెట్టడం జరిగింది. 1-8 తరగతులలో ఇది పని (WE) లేదా సామాజికోపయోగ ఉత్పాదక పని (SUPW) అని, 9-10 తరగతులలో వృత్తి పూర్వ విద్యా అని పిలువబడుతుంది.

## పని అనుభవ కార్యక్రమం

కొఠారి అధ్యక్షతన రూపొందించబడిన విద్యా కమిషన్ (1964-66) నివేదిక ఈ కార్యక్రమం ఉద్దేశ్య పూర్వకం మరియు అర్థవంతమైన మానవకృషిగా ఉండాలని; విద్య యొక్క అన్ని దశలలో ఒక ముఖ్యమైన భాగంగా ఉండాలని సూచించింది. ఇది పని పట్ల గౌరవ భావాన్ని కలిగిస్తుంది. స్వావలంబన, సహకార భావం, పట్టుదల, సహాయం, పని తీరు, వైఖరులు మొదలగు ఉత్పాదకపనికి సంబంధించిన విలువలు మరియు సంఘం పట్ల సదభిప్రాయం పని అనుభవ కార్యక్రమం ద్వారా ఏర్పడతాయి. అయితే వివిధ కారణాల వలన అనుభవము (WE) లేదా సామాజిక ఉపయోగ ఉత్పాదక పని (SUPW) లేదా వృత్తి పూర్వ విద్యా కార్యక్రమం (PVE) పాఠశాలల్లో సంతృప్తికరంగా అమలు కావడం లేదు. పాఠశాల కాలనిర్ణయ పట్టికలో తగిన సమయాన్ని కేటాయించకపోవడం, కోర్సుల యొక్క పరీక్షించడానికి వీలులేని స్వభావం, నిధుల లేమి, ముడిసరుకులు మరియు సుశిక్షితులైన ఉపాధ్యాయుల కొరత కారణాల కార్యక్రమాలకు అడ్డంకిగా మారాయి.

### కేంద్ర ప్రాయోజిత పథకంగా పూర్వ వృత్తి విద్య (9,10 తరగతులు)

వృత్తివిద్య యొక్క కేంద్ర ప్రాయోజిత పథకం లోయర్ సెకండరీ దశలో ప్రవేశపెట్టబడింది, 1993-94 సం॥లో మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (MHRD) ప్రవేశపెట్టిన వృత్తిపూర్వ విద్య (PVE)

పథకానికి సంబంధించి, 1993లో జరిగిన జాతీయ సమావేశంలో అనేక చర్చల అనంతరం PVE అమలు వ్యవహారాలను క్రోడీకరించి, 'పూర్వ వృత్తి విద్య మార్గదర్శకాలు' అనే శీర్షికన ఒక పత్రాన్ని NCERT రూపొందించింది.

పూర్వ వృత్తి విద్య ప్రధాన లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. i) పని అనుభవానికి బదులుగా వృత్తిపూర్వ విద్య అందించబడుతుంది. ii) పాఠశాల కాలనిర్ణయ పట్టికలో వారానికి కనీసం ఆరు పిరియడ్ల లైన కేటాయించాలి. iii) ఏ పాఠశాలల్లో అయితే +2 దశలో వృత్తివిద్యా కోర్సులు నిర్వహించబడుతున్నాయో, ఏ పాఠశాలల్లో అయితే ఎంపిక చేసుకున్న పూర్వ వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవడానికి కావలసిన పూర్తిస్థాయి భౌతిక వసతులు అందుబాటులో ఉన్నాయో అలాంటి పాఠశాలల్లో మాత్రమే వృద్ధి పూర్వక విద్య (PVE)ని ప్రవేశపెట్టాలి. iv) లోయర్ సెకండరీ దశలో వృత్తిపూర్వ విద్యను పూర్తిచేసి ఉత్తీర్ణులైనవారు, సంబంధిత కోర్సుల్లో సంపాదన యోగ్యమైన నైపుణ్యాలను పెంపొందించుకో గలగాలి. పని అనుభవాన్ని అంచనా వేసే పద్ధతిలోనే వృత్తిపూర్వ విద్యను కూడాఅంచనా వేయాలి. 9 మరియు 10 తరగతులలో మూల్యాంకనం చేసి, 10వ తరగతిలో లో ఇచ్చిన గ్రేడ్ లను పాఠశాలల బోర్డు యొక్క ధ్రువపత్రాలలో వృత్తివిద్యా కోర్సు శీర్షికతో పాటు పొందుపరచాలి.

జాతీయ విద్యా పథకం (1986) లోని నిబంధనలను మరియు వివిధ విద్యాకమిటీల సూచనలను అనుసరించి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (CBSE) తన విద్యా ప్రణాళికలో 1995-96 విద్యా సంవత్సరం నుండి వృత్తిపూర్వ విద్యకు అవకాశం కల్పించింది.

i) 9 మరియు 10 తరగతుల విద్యార్థులకు సరళమైన సంపాదన యోగ్యమైన నైపుణ్యాల శిక్షణ ఇవ్వడం.

ii) ఉత్పాదకతను వృద్ధి పరిచే మరియు వృత్తి ప్రాధాన్యతలను స్వయంగా అన్వేషించడానికి అనుమతించడం లో వృత్తిపరమైన ఆసక్తులు, దృక్పథాన్ని పెంపొందించడం.

iii) హయ్యర్ సెకండరీ దశలో వృత్తివిద్యా కోర్సులను ఎంపిక చేసుకోవడంలో విద్యార్థులకు అవకాశం కల్పించడం.

iv) సాధారణవిద్యలో సాధ్యమైనన్నీ రీతుల్లో పని అనుభవంలో పాల్గొనేలా విద్యార్థులను తయారు చేయడం.

v) పని సంస్కృతికి సంబంధించిన ఆరోగ్యకరమైన విలువలను పెంపొందించడం.

NCERT వృత్తివిద్య మాడ్యూల్స్‌ను విస్తృతస్థాయిలో అభివృద్ధి పరిచి తేనెటీగల పెంపకం, సేంద్రియ ఎరువుల తయారీ,( బైండింగ్ వర్క్), టైప్ రైటింగ్, ఇంటర్నెట్ కేఫ్, ఫుడ్ క్రాఫ్ట్, బ్లడ్ బ్యాంక్ ఆపరేషన్, బ్రెడ్ తయారీ, పండ్లు మరియు కూరగాయల ఒరుగులు పెట్టడం, ఊరగాయల తయారి, అలంకరణ ద్రవ్యాల తయారి, టెక్స్‌టైల్ కేర్ అండ్ డిజైన్, టైం అండ్ డై (అద్దకం పని), సాఫ్ట్‌టాయ్స్ తయారి మొదలగు అంశాలకు సంబంధించిన మాడ్యూల్స్ రూపొందించింది.

## సెకండరీ విద్య వృత్తీకరణ యొక్క కేంద్ర ప్రాయోజిత పథకం 1988

భారతదేశంలో 1976-77 సం॥లో ప్రవేశపెట్టిన విద్య వృత్తీకరణతో పాఠశాల విద్య కొనసాగే పది సంవత్సరాల కాలమంతా సాధారణవిద్యతో పాటు ఉత్పాదక నైపుణ్యాల అభివృద్ధి సాధించబడాలి. హయ్యర్ సెకండరీ దశ రెండు సంవత్సరాల కాలంలో సాధారణవిద్యకు ప్రత్యామ్నాయంగా వృత్తి విద్య కార్యక్రమాన్ని అందించాలి. మాల్కం. ఎన్. ఆదిశేషయ్య అధ్యక్షతన 1978లో ఏర్పడిన కమిటీ +2 దశలో వృత్తి విద్యా కార్యక్రమం యొక్క విద్యా ప్రణాళిక నమూనాను సూచించింది. దీని ప్రకారం i) మొత్తం సమయంలో 15% భాష ii) మొత్తం సమయంలో 15% జనరల్ ఫౌండేషన్ కోర్స్ మరియు iii) మొత్తం సమయంలో 10% ఎంపిక చేసుకున్న వృత్తి విద్య సబ్జెక్టుల బోధనకు వినియోగించాలి.

సెకండరీ విద్య వృత్తీకరణ యొక్క కేంద్ర ప్రాయోజిత పథకం (CBS) ఫిబ్రవరి 1988లో ప్రారంభించబడింది. వ్యక్తిగత ఉపాధిని పెంచడానికి వైవిధ్య భరితమైన విద్యావకాశాలు కల్పించడం, నైపుణ్యం గల మానవ వనరుల డిమాండ్, సరఫరాల మధ్య అసమతుల్యతను తగ్గించడం, ఉన్నత విద్యను అభ్యసించాలి అనుకునేవారికి ప్రత్యామ్నాయాన్ని అందించడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు.

రాష్ట్రాలలో పరిపాలనా వ్యవస్థను ఏర్పరచడానికి, ప్రాంతీయంగా వృత్తిపర సర్వేలు చేయడానికి, విద్యా ప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, విద్యాప్రణాళిక గైడ్‌లు, శిక్షణమాడ్యూల్స్, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలను రూపొందించడానికి పరిశోధనకు మరియు అభివృద్ధికి ఉపయోగపడే సాంకేతిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, శిక్షణ మూల్యాంకనం మొదలగు వాటిని నిర్వహించడానికి కావలసిన ఆర్థిక సహకారాన్ని అందించే మార్గదర్శకాలను ఈ పథకం రూపొందించింది.

స్వల్పకాలిక కోర్సులను నిర్వహించడానికి ప్రత్యేకమైన, విభిన్నమైన ప్రాజెక్టులను అమలు చేయడానికి ప్రోత్సాహకంగా ప్రభుత్వేతర సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలకు కూడా ఆర్థిక సహకారాన్ని ఈ పథకం అందిస్తుంది.

ఈ పథకం కింద 1992-93లో పూర్తిస్థాయిలో ఆర్థికసహకారాన్ని అందించి, 10 లక్షల నమోదు సామర్థ్యం కలిగిన +2 లెవెల్‌తో కూడిన 9000 పాఠశాలలను ఏర్పాటు చేయడమైనది. వ్యవసాయం, వ్యాపారం మరియు వాణిజ్యం, ఇంజనీరింగ్ మరియు సాంకేతికత, ఆరోగ్యము మరియు పారామెడికల్, హోమ్ సైన్స్ మరియు హ్యూమానిటీస్, సైన్స్ మరియు విద్య లాంటి ఆరు ప్రధాన రంగాలలో వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టడానికి సౌకర్యాలను కల్పించింది. కోర్సులను మరియు కోర్స్ మెటీరియల్‌ను రూపొందించే బాధ్యతను PSSCIVE కు ఇవ్వడం జరిగింది.

వివిధ కమిటీలు/సమీక్షా సమూహాలు చేసిన సిఫారసుల ఆధారంగా ఈ పథకం సెకండరీ మరియు హైయర్ సెకండరీ విద్య వృత్తీకరణ యొక్క కేంద్ర ప్రాయోజిత పథకంగా సవరించబడి, తిరిగి 2012లో ప్రారంభించబడింది. 25 సంవత్సరముల నుండి 6,800 పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులను అమలు పరుస్తున్నప్పటికీ, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లోని పాఠశాలల్లో వృత్తివిద్యా కోర్సుల్లో కేవలం 5% నమోదు మాత్రమే సాధించబడింది.

ప్రతికూల భావం, కోరిక లేమి, సాధారణ విద్యతో సమైక్యం కాకపోవడం, స్కిల్ డిమాండ్, సప్లైల మధ్య అసమతుల్యత, తగినంతగా పరిశ్రమలు స్థాపించిక పోవడం, నాణ్యత ప్రమాణాలు మరియు వనరుల వినియోగం పూర్తిగా సాధించడంలో సమన్వయ లోపం, విద్యా ప్రణాళికలో ఉద్యోగ నైపుణ్యాలు లేకపోవడం, నాణ్యత పరిశీలన లోపభూయిష్టంగా ఉండటం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడంపై దృష్టి సారించకపోవడం, వృత్తివిద్యా కార్యక్రమం అమలులో కీలక అవరోధాలుగా ఉన్నాయి. నైపుణ్యాలను అప్రెంటిస్షిప్ శిక్షణలో తీర్చగలిగే సాంకేతికత మరియు పారిశ్రామిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలి.

**PSSCIVE : Pandit Sundarlal Sharma Central Institute of Vocational Education**

**కృత్యము 1**

### ఆలోచించు – జతపరచు – పంచు

శీర్షిక : పని అనుభవ కార్యక్రమం మరియు వృత్తిపూర్వ విద్య.

లక్ష్యం : పని అనుభవ కార్యక్రమానికి చెందిన వివిధ అంశాలపై అవగాహన పెంపొందించడం.

విధానం : శిక్షణార్థులు అందరిని ఉద్దేశించి KRP ఒక ప్రశ్న అడుగుతాడు. శిక్షణార్థులు అందరూ ఆ ప్రశ్నకు వ్యక్తిగతంగా, నిశ్శబ్దంగా నోట్‌బుక్స్‌లో సమాధానం రాస్తారు.

i) పని అనుభవ కార్యక్రమం ఎందుకు పాఠశాలలో సక్రమంగా జరగడం లేదు?

ii) పాఠశాలల్లో పని ఆధారిత కృత్యాల నిర్వహణలో పరిమితులు ఏమిటి?

iii) పాఠశాలలో పనిఆధారిత విద్యను ఎందుకు ప్రవేశపెట్టాలి?

iv) పాఠశాలల్లో కృత్యాధార అభ్యసనం ఎలా ఉపయోగదాయకం?

v) పని అనుభవం కార్యక్రమం, వృత్తి పూర్వ విద్య కంటే భిన్నమైనది? మొదలైన ప్రశ్నలను KRP శిక్షణార్థులకు వేయాలి.

పదినిమిషాల తర్వాత, పక్కనే ఉన్న లేదా నిర్దేశించిన శిక్షణార్థితో జత కట్టమని తెలపాలి. గతంలో వ్యక్తిగతంగా రూపొందించిన సమాధానాలను పరస్పరం తెలుసుకొని, ఏకాభిప్రాయానికి రావాలి. ఇరువురికీ ఆమోదయోగ్యమైన నా ప్రతిపాదన లేదా అనేక ప్రతిపాదనలు రూపొందించడం చేయాలి.

శిక్షణార్థులు బృందాలుగా చర్చించిన తర్వాత, వారి ప్రతిపాదనలను తరగతిలోని మిగిలిన వారితో పంచుకోవాలి.

## స్వీయ మదింపు

**క్రింద కనబరిచిన వాటికి 80–100 పదాలలో సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

1. పాఠశాలలో నీ పని అనుభవ కార్యక్రమం.
2. వృత్తి పూర్వ విద్య.
3. విద్య వృత్తి కరణ.